بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadzrat Khalifatul Masih V 17.07.2020 (Telugu)**

## ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వైభవోపేతమైన అనుచరులు హజ్రత్ సఅద్ బిన్ ముఅజ్ మరియు హజ్రత్ సఅద్ బిన్ అబి వఖాస్ రజి గార్ల విశిష్టతల ప్రస్తావన.

హజ్రత్ అమీరుల్ మునినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 17.07.2020 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

**అష్‌హదు అన్ లా ఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహు లా షరీక లహు వ అష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. అమ్మా బఅదు ఫఅవూజ్ బిల్లాహి మినష్షైతా నిర్రజీమ్- బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం- అల్ హందు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ - అర్రహ్మా నిర్రహీం -మాలికి యౌమిద్దీన్- ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తయీన్- ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ- సిరాతల్లజీన అన్ అమ్‌త అలైహిం ఘైరిల్ మఘ్‌జూబి అలైహిం వలా జ్జాల్లీన్.**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనా నంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి:

గత జుమాలో హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ ప్రస్తావన కొనసాగుచుండెను. అహ్‌జాబ్ యుద్ధంలో ఔస్ తెగ ప్రధాన నాయకులైన సఅద్ బిన్ ముఆజ్ చాలా తీవ్రంగా గాయపడ్డారు. చివరికి ఆ గాయం వలనే వారు ప్రాణాలు కోల్పోయారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి కోసం మస్జిద్‌లో ఒక గుడారం వేయించారు. తద్వారా ప్రక్కనే ఉంటూ వారిని పరామర్శించ వచ్చునని భావించారు. హజ్రత్ ఆయిషా రజి మరల ఇలా తెల్పినారు: హజ్రత్ సఅద్ రజి గాయము మానిపోయి, స్వస్థత కల్గుచుండెను. ఆ సమయంలో వారు ఇలా దుఆ చేశారు: ఓ అల్లాహ్! నీ ప్రవక్తను తిరస్కరించి, వెడలగొట్టినటు వంటి ప్రజలకు వ్యతిరేకముగా నీ మార్గంలో జిహాద్ చేయడం కంటే మరేదియును నాకు ప్రియమైనది కాదనే విషయం నీకు తెలుసు. కావున ఓ అల్లాహ్! నీవు మా మధ్యలో మరియు వారి మధ్యలో ఇక యుద్ధాన్ని ముగించావని నేను భావిస్తున్నాను. ఒకవేళ ఖురైష్‌లతో చేయవలసిన యుద్ధాలలో ఏమైన మిగిలి యున్నచో వారితో పోరాడుటకు నాకు జీవితాన్ని ప్రసాదించుము. ఒకవేళ ఇంకా యుద్ధాలు కొనసాగవలసినవి ఉన్నచో నేను నీ మార్గంలో వారితో జిహాద్ చేయునంత వరకు నాకు జీవితాన్ని ప్రసాదించుము. ఒకవేళ నేను భావిస్తున్నట్లుగా మా మధ్యలో మరియు వారి మధ్యలో యుద్ధాలు ముగిసిపోయినచో నీవు నా ఈ గాయాన్ని తెరిచి ఆ గాయాన్ని నా అమరత్వానికి మూలం చేయుము. హజ్రత్ ఆయిషా రజి మరల ఇలా తెల్పినారు: ఆ రాత్రియే గాయం తెరుచుకుంది, అందులో నుండి రక్తం ప్రవహించడం ప్రారంభమైనది. గాయము తెరుచుకున్న విషయం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియగానే వారు (స) వెంటనే వారి వద్దకు చేరుకున్నారు. వారి తలను తమ ఒడిలో పెట్టుకున్నారు. అప్పటికే వారిని తెల్లటి దుప్పటితో కప్పిఉంచారు. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా దుఆ చేశారు: ఓ అల్లాహ్! సఅద్ నీ మార్గంలో జిహాద్ చేశాడు. నీ ప్రవక్త సత్యతను బలపర్చాడు. అతనిపై ఉన్న బాధ్యతను అతడు నెరవేర్చాడు. ఏ విధముగానైతే నీవు పవిత్రుల ఆత్మను స్వీకరిస్తావో అదే విధముగా వీరి ఆత్మను కూడ స్వీకరించుము. అప్పటికి హజ్రత్ సఅద్‌లో కొద్దిగా ప్రాణం ఉండెను. చివరి క్షణాలలో ఉన్నాడు. హజ్రత్ సఅద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పదాలను విని తన కన్నులు తెరిచి చూసెను. ఆపై ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్! మీకు సలాంలు. మీరు దేవుని ప్రవక్త అని నేను సాక్ష్యమిస్తున్నాను.

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు ఇలా తెల్పినారు: సఅద్ మరణం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తీరని లోటును మిగిల్చింది. వాస్తవానికి ఆ కాలపు పరిస్థితులలో సఅద్ మరణం

ముసల్మానులకు తీరని లోటుగానే మిగిలింది. అన్సార్‌లలో సఅద్‌కు సుమారుగా ముహాజిర్లకు చెందిన అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహు అన్‌హుకు ఉన్నటు వంటి గౌరవ మర్యాధలు, వైభవం ఉండేవి. స్వచ్ఛతలో, త్యాగాలలో, ఇస్లాం యొక్క సేవలో, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల గల ప్రేమలో ఎంత గొప్ప స్థానాన్ని పొందినారనగా చాలా తక్కువ మందికే అట్టి స్థానాలు లభిస్తాయి. వారి ప్రతి కదలికలో, మౌనంలో ఇస్లాం మరియు ఇస్లాం స్థాపకుల పట్ల ఉన్నటు వంటి ప్రేమయే వారి ఆత్మకు ఆహారం అనిపించేది. వారు ఒక తెగకు ప్రాధాన నాయకుడిగా ఉన్నప్పటికి వారి నడవడిక అన్సార్‌లలో ఎంతో అమోఘమైన ప్రభావాన్ని చూపించేది. ఇంత గొప్ప యోధ్యుడైన ఆధ్యాత్మిక కుమారుడి మరణం పట్ల ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు కల్గునట్టి బాధ సహజమైనదే. అయినా కూడ హుజూర్ (స) ఎంతో సహనాన్ని ప్రదర్శించారు. దేవుని నిర్ణయం ముందు విధేయత మరియు ప్రీతితో కూడిన ఆమోధంను తెల్పుచూ తలను వంచారు.

సఅద్ జనాజను తీసువెళ్ళుచున్నప్పుడు సఅద్ వృద్ధ తల్లి సఅద్ మీద ఉన్నటు వంటి ప్రేమతో గట్టిగా ఏడవసాగింది. అలా ఏడుస్తూనే ఆకాలపు ఆచారము మేరకు సఅద్ గొప్పతనాన్ని గుర్తుచేయడం జరిగింది. వాస్తవానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఏడవడంను ఇష్టపడేవారు కాదు. కాని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ఏడుపును మరియు వారి గొప్పతనాన్ని గుర్తు చేయు అరుపులను విని ఇలా అరుస్తూ ఏడిచే వారు తప్పుగా మృతుల గొప్పదనాన్ని చెప్పుతుంటారు కాని సఅద్ తల్లి మాత్రం అన్ని నిజాలే చెప్పుతుంది అని తెల్పినారు. అనగా ఆమే చెబుతున్న ప్రత్యేకతలన్ని సఅద్‌లో ఉన్నాయి. ఆ తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జనాజ నమాజ్ చదువించారు, వారిని సమాధి చేయుటకు స్వయముగా అక్కడి చేరుకున్నారు. సమాధి పూర్తి అయ్యేంత వరకు అక్కడే ఉన్నారు. చివరికి దుఆ చేయించిన తరువాత అక్కడి నుండి బయలు దేరి వచ్చారు. బహుశా ఆ సమయంలో గాని లేదా మరొక సందర్భములోనైన కావచ్చును హుజూర్ (స) ఇలా తెల్పినారు. ఇహ్‌తజిల్ అర్షుఅర్రహ్మాని లి మౌతి సఅద్ అనగా సఅద్ మరణం వలన కరుణామయుడైన దేవుని సింహాసనం ఊగిసలాడింది. అనగా పరలోకములో దేవుని కరుణా సంతోషంతో సఅద్ ఆత్మను ఆహ్వానించింది.

హజ్రత్ సఅద్ ఆరోగ్యవంతమైన శరీరం కల్గినవారు. అయినా కూడ వారి జనాజను మేము మోస్తున్నప్పుడు సఅద్ వలే అంత తెలికగా మరొకరు ఉన్నట్లుగా అనిపించలేదు. దీని వలన కొందరు దాంబికులు బనూ ఖురైజా వారికి అలా తీర్పు చెప్పడం వలన ఇలా జరిగింది అని చెప్పుకోవడం ప్రారంభించారు. అనగా తప్పుడు విషయాలను వ్యాపింప జేయుటకు ప్రయత్నించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈ విషయమును గూర్చి తెలియజేయగా హుజూర్ (స) ఇలా తెల్పినారు: నా ప్రాణాలు ఎవరి హస్తములో ఉన్నవో అతనిపై ప్రమాణం చేసి చెబుతున్నాను. సఅద్ జనాజ మీకు తెలికగా అనిపించుటకు గల కారణమేమనగా, వారి జనాజను దేవదూతలు మోస్తున్నారు. మరొక కథనము ప్రకారం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పినారు: 70వేల దేవదూతలు సఅద్ బిన్ ముఆజ్ జనాజలో పాల్గొన్నారు. ఇప్పటి వరకు అలా ఎవరి కోసం వారు పాల్గొనలేదు.

హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ రజి ఇలా ఉల్లేఖించారు: జన్నతుల్ బఖీలో హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ కొరకు సమాధిని త్రవ్విన వారిలో నేను కూడ ఒకరిని. మేము ఏ భాగంలో మట్టిని త్రవ్విన కూడ కస్తూరి వంటి సువాసన వచ్చేది. హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ మృతి చెందినప్పుడు వారి వయస్సు 37 సంవత్సరాలు మాత్రమే. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సఅద్‌ను సమాధి చేసి తిరిగి వస్తున్నప్పుడు వచ్చిన కన్నీళ్ళతో హుజూర్ (స) గడ్డము తడిసి పోయింది. మరొక కథనములో హజ్రత్ సఅద్ ఇలా తెల్పినారు:. నేను చాలా బలహీనుడిని. కాని మూడు విషయాలలో నేను చాలా బలంగానే ఉన్నాయి. వాటిపై నేను ఆచరిస్తుంటాను. మొదటి విషయమేమనగా, నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వస్లలం ద్వారా విన్న ప్రతి విషయంను సత్యముగా భావించాను. అందులో ఎలాంటి సంశయానికి గురి కాలేదు.

రెండవ విషయమేమనగా నేను నా నమాజ్‌లో నమాజ్ పూర్తి అయ్యేంత వరకు నమాజ్ ఆలోచనలు తప్ప మరే ఆలోచనలు రానివ్వలేదు. ఎంతో శ్రద్ధతో నమాజ్ సల్పేవారు. మూడవ విషయం ఏమిటనగా ఎవరి జనాజ ఎదురైనను అతడిని నేనుగా భావించి అతడిని ఏమి అడుగుతున్నారు? అతడు ఏం సమాధనం చెప్తున్నాడు అని ఆలోచించేవాడిని. అనగా పరలోక చింతన ఉండేది.

హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ తాలా అన్‌హా ఇలా ఉల్లేఖించారు: అన్సార్‌కు చెందిన ముగ్గురు వ్యక్తులు గలరు. వారందరు బనూ అబ్దుల్ అష్‌ల్‌కు చెందినవారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ఏ ఒక్కరు కూడ ఈ ముగ్గురిపై ఎవరికి ప్రధాన్యతను ఇచ్చేవారు కాదు. ఆ ముగ్గురు వ్యక్తులు హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్, హజ్రత్ ఉసయ్యద్ బిన్ హుజైర్, హజ్రత్ ఉబాదహ్ బిన్ బషర్‌లు.

ప్రస్తావించబడు మరొక అనుచరుడి పేరు హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ జీవితంలో స్వర్గపు శుభవార్తనిచ్చిన 10 మంది అనుచరులలో హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ కూడ ఒకరు. ఈ అనుచరులనే అష్రా ముబష్షిరా అని పిలుస్తుంటారు. హజ్రత్ సఅద్ బిన్ వఖాస్ వారందరిలో చివరిగా మృతి చెందారు. హజ్రత్ సఅద్ ఇస్లాంను స్వీకరించిన విషయంను గూర్చి వారి కుమార్తె ఇలా తెల్పినది: హజ్రత్ సఅద్ నాతో ఇలా అన్నారు. నేను ఒక స్వప్నాన్ని చూశాను. అందులో పూర్తిగా అంధాకారమే. నాకు ఏమి కనిపించడం లేదు. ఒక్కసారిగా చంద్రుడు వెన్నలను విరజిమ్మడంను చూశాను. నేను అటువైపు నడవడం ప్రారంభించాను. అక్కడ ఏం చూశాననగా, నా కంటే ముందు జైద్ బిన్ హారిస్, హజ్రత్ అలీ, హజ్రత్ అబూబకర్ చంద్రుడి వైపు వెళ్ళడంను నేను చూశాను. మీరు ఎప్పుడు చేరుకున్నారు? అని నేను వారిని అడుగగా, మేము ఇప్పుడిప్పుడే చేరుకున్నాము అని సమాధాన మిచ్చారు. హజ్రత్ సఅద్ మరల ఇలా తెల్పినారు:. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గోప్యముగా ప్రజలను ఇస్లాం వైపు ఆహ్వానిస్తున్నట్లు నాకు తెలిసింది. కావున నేను షఅబే అజియాద్ చేరుకొని హుజూర్ (స)ను కలుసుకున్నాను. మక్కాలోని సఫా పర్వతం ప్రక్కనే ఉన్నటు వంటి ప్రాంతం పేరు అజియాద్. అక్కడే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మేకలను కాసేవారు. హుజూర్ (స) అసర్ నమాజ్ చదువుకొని బయటికి వస్తుండగా నేను చేరుకున్నాను. అక్కడే బైఅత్ చేసి ముసల్మానుడనయ్యాను.

మొట్ట మొదట ఇస్లాంను స్వీకరించిన వారిలో హజ్రత్ అబూబకర్ ప్రచారం వలన 5గురు వ్యక్తులు ఇస్లాంను స్వీకరించారు. వారు ఇస్లాంలో గొప్ప అనుచరులుగా, ఉన్నత స్థాయి గల అనుచరులుగా పరిగణించ బడ్డారు. వారిలో మూడవ అనుచరులు హజ్రత్ సఅద్ బిన్ అబి వఖాస్. హజ్రత్ ఉమర్ రజి కాలంలో ఇరాక్‌ను వీరి నాయకత్వంలోనే జయించడం జరిగింది. అమీరే ముఆవియా కాలంలో వీరు మృతి చెందారు.

హజ్రత్ అబూ హురైరహ్ రజి ఇలా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హిరా పర్వతంపై ఉండగా అది కదలసాగింది. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. ఓ హిరా! కదలకుము. ఎందుకనగా నీపై ఒక ప్రవక్త, సత్యవంతుడు, సాక్ష్యమిచ్చు వారు గాకుండా మరెవరు లేరు. ఆ పర్వతంపై ఆ సమయంలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ అబూబకర్ రజి, హజ్రత్ ఉమర్ రజి, హజ్రత్ ఉస్మాన్ రజి, హజ్రత్ అలీ రజి, హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ రజి, హజ్రత్ జుబైర్ బిన్ అవామ్ రజి, హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి లు ఉన్నారు. ఇది ముస్లింకు చెందిన కథనము.

యుద్ధాలలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుక్షణం కాపాడుకొనుటకు బాధ్యతలు అప్పగించబడిన అనుచరులలో హజ్రత్ సఅద్ బిన్ అబి వఖాస్ ఒకరు. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సఅద్ కొరకు దుఆలు చేశారు. ఓ అల్లాహ్! సఅద్ నీతో ఎప్పుడు దుఆ చేసిన అతని దుఆను స్వీకరించుము. మరొక కథనములో ఈ విధముగా గలదు. ఓ అల్లాహ్ ! సఅద్ బాణమును గురి తప్పకుండా చూడుము. వారి దుఆలను ఆమోదించుము. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన ఈ దుఆ వలనే హజ్రత్ సఅద్ దుఆలు స్వీకరించబడు వారని ప్రాముఖ్యతను పొందారు. హజ్రత్ సఅద్ దుఆలు

ఆమోదించబడేవి.

హ[జత్ సఅద్ దైవ [పవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా [పస్థానం చేసిన మొదటి రా[తివేళలోనే రక్షణ కల్పించినట్లుగా ఖందఖ్ యుద్ధ సమయంలో కూడ రక్షణ కల్పించినట్లు చారి[తక సాక్ష్యం గలదు. ఆ విషయాన్ని తెల్పుచూ హ[జత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్హ్ ఇలా వివరించారు: హ[జత్ ఆయిషా రజియల్లాహ్ తాలా అన్హా ఇలా ఉల్లేఖించారు. హుజూర్ (స) కావలి కాస్తూ అలసిపోయేవారు. అనగా ఆం హ[జత్ సల్లల్లాహు అలైహి వసల్లం. ఇతర అనుచరులు కావలి కాస్తున్నట్లుగానే హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ కావలి కాసేవారు. చలి వలన బలహీనులై పోయేవారు. అప్పుడు కొద్ది సేపు నాతో పాటు దుప్పటిలో పడుకొనెవారు. కొద్దిగా వెచ్చదనం తగలగానే మరల లేచి గోతి వద్ద కావలి కాసుటకు వెళ్ళిపోయేవారు. అలా చాలా రోజులు వరుసగా కావలి కాయడం వలన ఒక రోజు చాలా నీరసించిపోయారు. ఆ సమయంలో బహుశా ఏ పుణ్యాత్ముడైన నా బదులుగా కావలి కాసినచో కొద్ది సేపు నేను వి[శాంతి తీసుకునే వాడిని అని ఆలోచించ సాగిరి. ఇంతలోనే బయటి నుండి సఅద్ బిన్ అబి వఖాస్ అలికిడి వినిపించింది. అందుకు ఇక్కడికి ఎందుకు వచ్చావు? అని హుజూర్ (స) [పశ్నించగా, మీకు రక్షణ కల్పించుటకు వచ్చాను అని సమాధాన మిచ్చారు. అందుకు హుజూర్ (స) నాకు రక్షణ కల్పించవలసిన అవసరం లేదు. కాని ఫలాన చోట గోతి వద్ద కావలి కాసినచో ముసల్మానులు సురక్షితముగా ఉంటారు అని ఆదేశించారు. అందుకు సఅద్ కావలి కాయడం కోసం అక్కడికి వెళ్ళారు. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కొద్ది సేపు పడుకున్నారు. హ[జత్ సఅద్ బిన్ అబి వఖాస్‌ను గూర్చి మిగిలిన కథనాలను తరువాత [పస్తావించెదను.

జుమా [పసంగం చివరిలో హుజూర్ అన్వర్ గారు గౌ॥ మాస్టర్ అబ్దు సమీహ్ ఖాన్, గౌ॥ సయ్యద్ ముజీబుల్లాహ్ సాధిఖ్ గార్ల ను విశిష్టతలను [పస్తావించి, ఆ దివంగతులతో పాటు గౌ॥ రానా నయీమొద్దీన్ గారి  పరోక్ష జనాజ నమాజ్‌ను చదువిస్తానని [పకటించారు.

**అల్ హందులిల్లాహి నహ్మదుహు వనస్తఈనుహు వనస్తఘ్ఫిరుహు వ నూమిను బిహి వన తవక్కలు అలైహి  వ నవూజు బిల్లాహి మిన్ షురూరి అన్ఫుసినా వమిన్ సయ్యిఆతి అఅమాలినా మన్ యహ్ది హిల్లాహు ఫలా ముజిల్ల లహు వమన్ యుజ్లిల్హు  ఫలా  హాదియ లహు వనష్హదు అన్ లా ఇలాహ ఇల్లల్లాహు వనష్ హదు అన్న ముహమ్మదన్  అబ్దుహు వ రసూలుహు. ఇబాదల్లాహి రహ్మకుముల్లాహి ఇన్నల్లాహ యఅమురు బిల్ అద్లి వల్ ఇహ్సాని వ ఇయితా ఇజిల్ ఖుర్బా వ యన్హా అనిల్ ఫహ్షాఇ వల్ మున్కరి వల్ బఘిఇ యఇజుకుం లఅల్లకుం తజక్కరూన్ ఉజ్కురుల్లాహ్ యజ్కురుకుం వద్వూ హు యస్తజిబ్లకుం వల జిక్రుల్లాహి అక్బర్.**

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

| From, | To, |
| --- | --- |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |